సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం | 25 | జూలై | 2024 | పేజీలు : 10



## వన మహోత్సవంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



8 లో

# లోపం ఎక్కడా..?



### తిరగని ఫ్యాన్లు, వెలుగని లైట్లు

### విద్యుత్ సరఫరా అస్తవ్యస్తం

### వినియోగదారులను వేధిస్తున్న లో వోల్టేజ్

### ఇప్పటికే కాలిపోతున్న విద్యుత్ గృహపకరణాలు

గోవిందరావుపేట, జులై 24 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లా గోవిందరావుపేట మండల వ్యాప్తంగా విద్యుత్ సరఫరా తీవ్ర అస్తవ్య స్తంగా ఉంది. ఉచిత కరెంటు ఇస్తున్నామని ప్రకటిస్తున్న ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్ మాత్రం అందించడం

మిగతా 2లో..





# ఫీవర్ ఫియర్

- పారిశుధ్యం అధ్వాన్నం.. పల్లెలకు సుస్థి..
- ప్రజలను వణికిస్తున్న దోమలు..
- విషజ్వరాలతో ఆసుపత్రికి పరుగు
- జ్వరంతో మంచం పట్టిన పల్లె జనాలు
- లోపించిన పారిశుధ్యం
- గ్రామీణ వాసులపై దోమల దండయాత్ర..
- ప్రైడేలు డ్రైడేలు ప్రచార ఆర్భాటాలే..
- సీజనల్ వ్యాధులపై సమీక్షలు
- అధికారుల చర్యలు అంతంత మాత్రమే
- నీరు నిలిచే ప్రాంతాలే..దోమల ఆవాసాలు..
- గ్రామీణ వైద్యులే శరణ్యం

కురవి,జూలై 24, మేజర్ న్యూస్(సూర్య): ఉమ్మడి కురవి (సీరోల్)మండలాల్లో పలు గ్రామాల్లో సీజనల్ వ్యాధులు విస్తా రంగా ప్రభలుతున్నాయి. అధికారులు చర్యలు ప్రకటనలకే పరిమితం అవుతున్నాయి.స్పెషల్ అధికారుల పాలనలో పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది.గ్రామాలలో అంతర్గత రోడ్లు,సైడ్ డ్రైనేజీ లేక మురుగు నీరు నిలిచి దోమలకు ఆవాసం కేంద్రాలుగా మారాయి

మిగతా 2లో..


## ఇసుక లారీలతో ప్రాణాపాయం

డీ కొట్టి వెళ్ళిపోతున్న లారీలు

రోడ్డుపై బైఠాయించిన చెరుకూరు గ్రామస్తులు



2 లో



8 లో

## రుణమాఫీ పొందిన రైతులకు రెన్యువల్ చేసి తిరిగి రుణాలు ఇవ్వాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

## వీధి కుక్కల దాడి నుండి ప్రజలను కాపాడాలి

వీధి కుక్కల దాడిలో వృద్ధురాలికి తీవ్ర గాయాలు

సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



2 లో

## ఇసుక లారీలతో మాకు ప్రాణాపాయం ఉంది



వాజేడు జులై 24 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలంలోని చెరుకూరు గ్రామస్తులు ఇసుక లారీల అడ్డగించారు. వారు నిత్యం ప్రయాణించే రహదారి గుంతలుగా ఏర్పడి నడవడానికి వీలు లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో కూడా వెళ్ళనేని పరిస్థితి ఉందని ఈ లారీల వల్ల పూర్తిగా రోడ్డు గుంతల మయంగా మారిందని అంతేకాకుండా లారీ లు ఊరు మధ్యలో పడటం వల్ల భయంతో బతకాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. బుధవారం నాడు చెరుకూరు ధర్మవరం మధ్యలో కరెంటు స్తంభాన్ని లారీ ఢీకొట్టి పూర్తిగా స్తంభం ధ్వంసం చేసి లారీ వెళ్ళిపోవడంతో ఆగ్రహించిన గ్రామస్తులు గ్రామంలోని వ్యక్తులను కూడా అలాగే తొక్కేసి లారీ వాళ్ళు వెళ్లిపోతారనే భయంతో రోడ్డు మీద బైఠాయించారు. ఇసుక కాంట్రాక్టర్ను అడగగా మాకేం తెలియదు అంటూ సమాధానం. అసలు లారీలు చెరుకూరు గ్రామంలోని ఉంచకూడదని తమ ప్రాణాలను రక్షించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఇంకా ఉద్ధృతంగా ధర్నాలు చేయాల్సి వస్తుందని అన్నారు

## వీధి కుక్కల దాడి నుండి ప్రజలను కాపాడాలి



టేకుమట్ల జూలై 24 మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల కాలంలో మండలంలో అనేక గ్రామాలలో వీధి కుక్కల స్త్తెరవిహారం ఎక్కువైపోయిందని, వీధి కుక్కల బారి నుండి ప్రజలను కాపాడేది ఎవరని సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ బుధవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో మండలంలోని రామకృష్ణాపూర్ ( వి ) గ్రామానికి చెందిన ఆకునూరి చంద్రమ్మ అనే వృద్ధురాలు ఇంట్లో నిద్రిస్తున్న క్రమంలో వీధి కుక్కలు ఇంట్లో చొరబడి వృద్ధురాలని తలపై భాగాన విపరీతంగా కరచి గాయాల పాలు చేశాయని, ఆ వృద్ధురాలను ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారని, ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుం దని, మండల కేంద్రానికి చెందిన ఎర్రవెల్లి నరేష్ అనే యువకుడు ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఇంట్లోకి చొరబడి తీవ్రంగా గాయపరిచాయని ఆయన అన్నారు. మండలంలోని అనేక గ్రామాలలో వీధి కుక్కల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుందని, వీధి కుక్కల దాడుల నుంచి ప్రజల ను కాపాడే నాదుడే కరువయ్యాడని, గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవి కాలం ముగిసినప్పటి నుంచి ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్ధం పడకేసిందని, గ్రామీణ ప్రాంతాలలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రస్తుత వర్షాకాలంలో పారిశుద్ధ్యం పడకేసిందని, గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు మండల ప్రత్యేక అధికారి పర్యవేక్షణ లోపం వల్ల అనేక సమస్యలు గ్రామాల్లో పేరుకుపోయి ఉన్నాయని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి గ్రామాలలో వీధి కుక్కల దాడుల నుండి ప్రజలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ప్రభుత్వాధికారులను డిమాండ్ చేశారు. వీధి కుక్కల దాడిలో గాయపడిన బాధితులను ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిస్తూ ఆర్థికంగా ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ప్రభుత్వ ఉన్నతాధికారులను కోరారు

# లోపం.. ఎక్కడా..?

మొదటి పేజీ తరువాయి..

లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. గత పది సంవత్సరాలుగా ఎప్పుడు ఎదుర్కోలేని విద్యుత్ ఇబ్బందులను నేడు ఎదుర్కొంటున్నామని పలువురు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మారిన తర్వాతే ఈ సమస్య తలెత్తిందని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో విద్యుత్ సరఫరా లో అధికారులు ఎందుకు స్పందించడం లేదో తమకు అర్థం కావడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. స్థానిక కాంగ్రెస్ నేతలు మాత్రం తమ ప్రభుత్వాన్ని ఇబ్బందుల పాలు చేసేందుకే, స్థానిక ఎన్నికల్లో ప్రజల నుండి వ్యతిరేకత వచ్చేందుకే మెరుగైన విద్యుత్ సరఫరా అందజేయడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. విద్యుత్ సమస్యలపై మంత్రి సమక్షంలోనే లైన్మెన్ ను గ్రామస్తులు నిలదీసినప్పటికీ సమస్యను పరిష్కరించడంలో విద్యుత్ శాఖ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. గత నాలుగు నెలలుగా లో వోల్టేజ్ సమస్య తమన తీవ్రంగా వేధిస్తుందని మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన విద్యుత్ వినియోగదారులు వాపోతున్నారు. తమ సమస్యను పరిష్కరించమని విద్యుత్ అధికారులకు వందలసార్లు ఫిర్యాదులు చేశామని సమస్యను దాటవేస్తున్నారు తప్ప ఇప్పటివరకు పరిష్కరించలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. లో వోల్టేజ్ వల్ల కరెంటు మోటార్లు పనిచేయక ఫ్యాన్లు తిరగక బల్బులు వెలగగా ఏసీలు పనిచేయక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సమస్య అర్థం కాక మెకానికులకు వేల రూపాయలు చెల్లించామని వినియోగదారులు వాపోతున్నారు. మెకానికులు లోగోల్ సమస్య చెప్పడంతోనే తమకు అర్థమైందని గత నాలుగు నెలలుగా ఇదే సమస్య తలెత్తుతుందన్నారు. వేసవికాలంలో విద్యుత్ వినియోగం ఎక్కువ ఉండటం వల్లే సమస్య ఉత్పన్నమైందని అధికారులు చెప్పారని కానీ వర్షాకాలంలో సైతం అదే సమస్యతో సతమతమవుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి లో వోల్టేజ్ సమస్య నుండి తమకు విముక్తి కలిగించకపోతే గ్రామస్తులంతా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కాగా గత కొన్ని నెలలుగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద మరమ్మతులు చేపట్టకపోవడం వల్లే ఎర్తింగ్ సమస్యను పరిష్కరించకపోవడం వల్లే లో వోల్టేజ్ సమస్య తలెత్తుతుందని తెలుస్తుంది. ఏది ఏమైనా లోవోల్టేజ్ సమస్యతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### కరెంటు మోటారు కాలిపోయింది

### వీరమాచినేని వెంకటేశ్వరరావు విద్యుత్ వినియోగదారుడు

లో వోల్టేజ్ సమస్యతో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇప్పటికే గృహ ఉపకరణాలు పనిచేయడం లేదని బోరు మోటర్ సైతం కాలిపోవడం వల్ల వేలాది రూపాయల నష్టపోయామని చిన్న పిల్లలతో వేసవికాలం నుండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చల్వాయి గ్రామానికి చెందిన విద్యుత్ వినియోగదారులు వీరమాచినేని వెంకటేశ్వరరావు తెలిపారు.

### గర్రెపల్లి భాను ప్రకాష్ విద్యుత్ వినియోగదారుడు

విద్యుత్ సమస్య వల్ల ఇప్పటికే తమ ఇంటిలోని పలు గృహ ఉపకరణాలు కాలిపోయాయని సమస్యను స్థానిక అధికారులకు తెలిపిన ప్రయోజనం లేదని కరెంట్ బిల్లులు మాత్రం ప్రతినెలా వసూలు చేస్తున్న అధికారులు విద్యుత్ సరఫరా లో ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.

### వాసం స్వామి విద్యుత్ వినియోగదారులు

గతంలో ఎన్నడు లేని లో వోల్టేజ్ విద్యుత్ సమస్యను ఎదుర్కొంటున్నామని గత పది సంవత్సరాలుగా రాణి సమస్య ప్రస్తుతం ఇప్పుడు ఎందుకు వస్తుందని ఆయన ప్రశ్నించారు. వ్యవసాయ పనులకు వెళ్లి ఇంటికి వచ్చి సేద తీరుదామంటే లో వోల్టేజ్ సమస్య తమని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# ఫీవర్ ఫియర్

మొదటి పేజీ తరువాయి..

ప్రధాన రహదారుల వెంటనే పారిశుధ్య కార్యక్రమాలు తూతూ మంత్రంగా చేస్తూచేతులుదులుపుకుంటున్నారు.డ్రైడే ఫ్రైడేలు ప్రచారార్భాటాలుగా మిగిలిపోతున్నాయి. సీజనల్ వ్యాదులపై సమీక్షలు భేషుగ్గానే జరుగుతున్న, చర్యలు మాత్రం అంటి ముట్టనట్లు న్నాయి.నీరునిలిచే ప్రాంతాలే దోమల ఆవాసాలుగా మారి పల్లెజనాలపై దోమలు దండయాత్ర చేస్తున్నాయి. విషజ్వరాలతో పల్లెలు వణికిపోతున్నాయి. జ్వరపీడితులు ప్రైవేట్ ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు.కనీసం వారం రోజులకు ఒక సారైనా క్లోరినేషన్ ,ఫాగింగ్ లాంటి కార్యక్రమాలను



చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పట్టినట్లుంది. ఇప్పటికైనా అధికారులు క్షేత్ర స్థాయిలో పరీక్షలు నిర్వహించి వైద్యసేవలు అందించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంటిళ్ళ పాదికి జ్వరాలు ..పట్టించుకునే నాథుడే లేరు. వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయాలి. పారిశుధ్యం కరువు.ఫాగింగ్ లేదు.బ్లీచింగ్ లేదు.గ్రామ స్థాయి అధికారులు పంచాయతీలో పైసలు లేవంటున్నరు .మా గోడును కలెక్టర్ కు విన్నవిస్తాం.దుస్స మల్సూర్, సూదనపల్లి గ్రామస్థులు...వైద్యాధికారులు నామమాత్రంగా వైద్యశిబిరాన్ని నిర్వహించి చేతులు దులుపుకున్నారని వాపోయారు.పట్టించుకునే నాథుడే లేక గ్రామీణ వైద్యులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు.గ్రామంలో జ్వరాలు విస్తృతంగా వ్యాపిస్తున్న అధికారులు నిర్లక్ష్యంగా నిమ్మకు నీరెత్తినట్లు గా వ్యవహరిస్తున్నారని వాపోయారు.గ్రామ స్థాయి అధికారులను సంప్రదిస్తే పారిశుధ్య కార్యక్రమాలు చేయడానికి ట్రాక్టర్ డీజిల్ కు పైసలు పైసలు లేవంటున్నరుని తెలిపారు.ఇంటిళ్ళ పాదికి జ్వరాలు వచ్చినా పట్టించుకునే నాథుడే లేడని , కనీసం ఆహారాలను అందించేవారు లేరని ఆవేదన వ్యక్తంచేశారు . అధికారులు స్పందించక పోతే గ్రామస్థులమంతా మూకుమ్మడిగా జిల్లా కలెక్టర్ అ్వాత్ కుమార్ సింగ్ ను కలిసి తమ గోడును విన్నవించుకుంటామని తెలిపారు.

-వైరల్ ఫీవర్ వైరల్ అయ్యింది.



-ఫీవర్ పియర్ తో సూదనపల్లి సతమతం.
-పూర్తిస్థాయిలో పరీక్షలు నిర్వహించాలి.
-వెంపటి విజయ్ మాజీ వార్డు సభ్యులు.

మండలంలోనిసూదనపల్లిగ్రామంలోప్రజలువిషజ్వరాలతోవిలవిల్లాడుతున్నారు .వైధ్యాధికారులు నామమాత్రపు పరీక్షలు నిర్వహించినా ఫలితం శూన్యంగా మారింది. తీవ్రజ్వరం,కీళ్ళనొప్పులు, తలనొప్పి, వాంతులు వికారం వంటి లక్షణాలతో ఇంటికి ఒక్కరు ఇద్దరు జ్వరం తో బాధపడుతున్నారు.గ్రామం లో విషజ్వరాలు విజృంభించినా,దోమల బెడద ఎక్కువగా ఉన్నా పట్టించుకునే నాథుడే లేడని వాపోయాడు.ప్రాణ భయంతో ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే జేబు ఖాళీ అవుతోందని ఆయన అన్నారు. ఇతరత్రా దీర్ఘకాలిక వ్యాదులన్న వారి పరిస్థితి అయితే పైప్రాణాలు పైనే పోతున్నట్లు న్నాయని తెలిపారు.



## నూతన పంచాయతీ కార్యదర్శిగా చుక్కల ప్రవీణ్



నెల్లికుదురు జూలై 24 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని బోటిమీది తండా గ్రామానికి నూతన పంచాయతీ కార్యదర్శి గానియమింపబడ్డ చుక్కల ప్రవీణ్ ను కాంగ్రెస్ గ్రామ పార్టీఅధ్యక్షులుజాటోతు వీరన్న నాయక్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంటవాంకుడోత్ మంగ్య తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



కేసముద్రం,జూలై 24, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కల్వల గ్రామంలో ఇటీవల కత్రోజు సోమయ్య అనే వ్యక్తి మృతి చెందగా బుధవారం నవయువ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేయడంతో పాటు 50 కిలోల బియ్యం,వంట సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.సందీప్, ఎ.శరత్, ఎస్. చందు , ఎం.ఉపేందర్,జి.ఉమేష్ డి.ప్రశాంత్,ఎం.మలేశం పాల్గొన్నారు.

## గొల్లకురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ కై బడ్జెట్ కేటాయించాలి

**మూగజీవాలకు సరిపడా బడ్జెట్ కేటాయించి మందులను ఉచితంగా అందించాలి**

**జిఎంపిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్**



చెన్నారావుపేట జూలై 24 (సూర్య మేజర్ న్యూస్): గొల్లకురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ కై బడ్జెట్ కేటాయించాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడారు. గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీలో భాగంగా నగదు బదిలీ చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని దానికి అనుగుణంగా అసెంబ్లీ సమావేశాలలో బడ్జెట్ కేటాయించి గొల్లకురుమలకు గొర్రెల పంపిణీలో భాగంగా నగదు బదిలీ చేయాలన్నారు. అంతేకాక మూగజీవాలకు సరిపడా బడ్జెట్ కేటాయించి ఉచితంగా మందులు అందించాలన్నారు. 2017 జూన్ 20వ తేదీన గత ప్రభుత్వం గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఇప్పటి వరకు సుమారు 4లక్షల మంది గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ జరిగిందన్నారు.ఇంకా 3,37,816 మందికి గొల్ల కురుమలకు గొర్రెలు రావాల్సి ఉందని మొత్తం స్కీం మీద సమగ్ర విచారణ చేపట్టాలని బాధ్యులైన వారందరిపై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 వేల మంది ఒక్కొక్కరు రూ.43 వేల 750 చొప్పున డిడిలు తీసి రెండేండ్లుగా గొర్రెల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ కూడా అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో 3 నెలల్లో అందరికి గొర్రెలిస్తామని వాగ్దానం చేసిందని కాని ఇప్పటి వరకు అతీగతీ లేదన్నారు. గతంలో వలె అవినీతి అక్రమాలకు తావులేకుండా యూనిట్ మొత్తం నగదు బదిలీ ద్వారా పథకాన్ని అమలు చేయాలని డిడిలు వాపస్ ప్రక్రియ నిలిపివేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రుణమాఫీ పథకం అమలులో రైతులకు ఇబ్బందులు కలిగించవద్దు

**- ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే దృష్టికి తీసుకొని రండి**

**- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు**

**- - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**-రైతు రుణమాఫీ పథకం అమలు పై సమీక్ష**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జులై24,మేజర్ న్యూస్(సూర్య): రుణమాఫీ పథకం అమలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా బ్యాంక్ అధికారులు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో బ్యాంకర్లు, వ్యవసాయ, సహకార శాఖ అధికారులతో రైతు రుణమాఫీ పథకం అమలు పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ పథకం అమలు జిల్లాలో 27వేల 652 మంది రైతు కుటుంబాలకు, రూ,156, కోట్ల 2 లక్షల 60 వెలు రైతు రుణమాఫీ నిధులు మంజూరు అయ్యాయని, నిన్నటి వరకు (3316) మంది రైతు కుటుంబాలకు



రుణమాఫీ డబ్బులు 20 కోట్ల 39 లక్షల 72 వెలు రైతుల సేవింగ్ అకౌంట్ లోకి జమ అయ్యాయని ఆయన తెలిపారు.రైతు రుణమాఫీ అమలులో వెనుకంజలో ఉన్న బ్యాంకులవారీగా వివరాలు అడిగి తెలుసుకుని వెంటనే విడుదల చేయుటకు ఆదేశాలు జారీ చేశారు. ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే సంబంధిత అధికారులు , తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు.మిగిలిన రుణమాఫీ నిధులను రైతుల సేవింగ్ అకౌంట్ లోకి త్వరగా విడుదల చేయాలని అందుకు బ్యాంకర్లు వ్యవసాయ సహకార శాఖ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసే వెంట వెంటనే అమలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకు సమయాలు, పెంచి వారికి సేవలు అందించాలని ఆయన సూచించారు.డిసిసిబి (సహకార) సంఘాలు ఖమ్మం, వరంగల్ అధికారులు వారి యొక్క బ్రాంచ్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి రైతులకు రుణమాఫీ నిధులు మంజూరు చేయాలన్నారు. రుణమాఫీ పథకం అమలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని విధులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, డిసిఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి కె అభిమన్యుడు, లీడ్ బ్యాంక్ డిస్టిక్ మేనేజర్ మూర్తి, వ్యవసాయ సహకార, శాఖ అధికారులు, బ్యాంకర్లు ఉన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలి

**ఏఐఎఫ్ డి ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్**

చెన్నారావుపేట జూలై 24 (సూర్య మేజర్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని ఏఐఎఫ్ డి ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక చెన్నారావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ను ఏఐ ఎఫ్ డిఎస్ (అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య) వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు.అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలన్నారు. అంతేకాక పాఠశాలల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా విధానాన్ని కాపాడాలన్నారు. చెన్నారావుపేట జిల్లా పరిషత్ పాఠశాలలో చినుకు పడితే పాఠశాల ఆవరణ అంతా బురద మయంగా మారుతుందని దీంతో విద్యార్థులకు నడవలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం నీళ్లు, వరద నీళ్లు మొత్తం పాఠశాలలోకి రావడంతో గడ్డి మొలిచిందన్నారు. దీంతో పాఠశాలలో చదువుకునే విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే సంబంధిత విద్యాశాఖ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చెన్నారావుపేట జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో వర్షపు నీళ్ళు నిలవకుండా మొరాన్ని పోయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## తెలంగాణ ప్రజలను మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం

**కేంద్ర బడ్జెట్ ప్రతుల దగ్ధం**



కేసముద్రం, జూలై 24, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయించకుండా ప్రజలను కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ ఆరోపించారు.బుధవారం మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రధాని మోదీ తెలంగాణ అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తామని చెప్పి ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో బడ్జెట్ కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. తెలంగాణలో ఎనిమిది మంది బిజెపి ఎంపీలలో కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్ర మంత్రులుగా ఉన్నారని,తెలంగాణకు నిధులను తేవడంలో పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంపై వివక్షత తగదన్నారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం వలన ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకా శాలు దొరుకుతా యని ఆశపడ్డారని, ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం గిరిజన యూనివర్సిటీ కోసం నిధులు కేటాయించకుండా, వాటి ఊసే బడ్జెట్ సమావేశంలో ఎత్తకపోవ డం బాధాకరమన్నారు. ఎన్నికల ముందు ప్రధానమంత్రి మోడీ పలు ఎన్నికల సభల్లో మళ్లీ దేశంలో అధికారంలోకి వస్తే తెలంగాణకు అన్ని విధాలుగా బడ్జెట్లో ఆదుకుంటామని గొప్పలు చెప్పి, ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణకు మొండి చేయి చూపడం, తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. మోడీ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దాసరి లింగస్వామి, దల్వాయి కిషన్ రావు, లైసెట్టి భాస్కర్, జన్ను రాజేందర్, జూకంటి రవి ,బండి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో మడేలయ్యకు ప్రత్యేక పూజలు



గీసుగొండ జులై 24 మేజర్ న్యూస్ (సూర్య)రజకుల కుల దైవం మడేలయ్య ఉత్సవాలు గీసుగొండ మండలం ధర్మారంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రజక సంఘం కుల పెద్ద మనిషి గట్టి కొప్పుల రాజు మాట్లాడుతూ ప్రతి ఏడాది వర్షాకాలంలో మడేలయ్యకు ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీ గా వస్తుందన్నారు. మహిళలు బోనాలతో డప్పు చప్పుళ్లతో వనబోజనాలకు తరలివెళ్లి మడేలయ్యకు ఘనంగా పూజలు చేసినట్లు తెలిపారు.సకాలంలో వర్షాలు పడి పంటలు బాగా పండాలని,గ్రామ ప్రజలు బాగుండాలని మొక్కులు చెలించినట్లు రజక సంఘం నాయకులు తెలిపారు.కార్యక్రమంలో కుల పెద్ద మనుషులు గట్టికోప్పుల రాజు,రాత్రిపెల్లి సంతోష్ ,గట్టికోప్పుల రాజు,సునీల్,రాజకుమార్ ,కొత్తపల్లి ప్రభాకర్ ,రాజు, గొల్లపల్లి నవీన్, కొత్తపెల్లి అజయ్,గట్టికోప్పల శ్యామ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శికి సన్మానం



గీసుగొండ జులై 24 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని ఎలుకుర్తి హవేలీ గ్రామంలో నూతన పంచాయితీ కార్యదర్శిగా నరేష్ ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా కార్యదర్శి నరేష్ ను పశువైద్య అధికారి సతీష్,సోషల్ మీడియా నాయకులు అభిషేక్ పుష్పగుచ్చం అందజేసి శాల్వతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# గర్భస్థలింగ శిశు నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు




### అక్రమ స్కానింగ్ సెంటర్‌లపై ప్రత్యేక నిఘా

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి, జులై24మేజర్ న్యూస్ (సూర్య): గర్భస్థలింగ శిశు నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ హెచ్చరించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో జిల్లా స్థాయి పిసి అండ్ పీఎన్ డిటి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత కమిటీ సభ్యుల తో కలిసి నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ , ఇమేజింగ్ సెంటర్లు, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం కమిటీ సభ్యుల పరిశీలన తనిఖీ అనంతరం మంజూరు చేయాలని, ఆయా సెంటర్లలో అర్హత కలిగిన రేడియాలజిస్టులను లేడీ అటెండెన్స్, విశ్రాంతి ప్రదేశం, టాయిలెట్స్ , త్రాగునీరు తదితర సౌకర్యాలు, ప్రభుత్వం సూచించిన చెక్ లిస్ట్ ప్రకారం ఉన్న తర్వాతనే అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని,జిల్లాలో అవసరం లేకున్నా స్కానింగ్లు చేస్తే వారిపై ప్రత్యేక నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు, పట్టణంలో ఉన్న (32) స్కానింగ్ సెంటర్లు ను కమిటీ సభ్యులు తరచుగా తనిఖీ నిర్వహిస్తూ ఓపి నమోదు వివరాలను, తనిఖీ చేయాలని, స్కానింగ్ కు సంబంధించిన సేవల కోసం వచ్చిన వారి వివరాలు తెలుసుకోవాలన్నారు.

జిల్లాలోనీ నాలుగు పురపాలక సంఘాలు, ఏజెన్సీలు, అన్ని మండలాల్లో ప్రజలకు అవగాహన కలిగే విధంగా, కళాజాతుల ద్వారా, పెయింటింగ్స్, వాల్ పోస్టర్స్, లతో ప్రచారం నిర్వహించాలని,అంగన్వాడి, ఆశా కార్యకర్తల క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించే విధంగా సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, వైద్య ఆరోగ్య, పోలీస్, రెవెన్యూ, శాఖలు స్కానింగ్ సెంటర్లో, నిర్వహణ పై నిఘా పెట్టీ సమన్వయంతో పని చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా వైద్య అధికారిని డాక్టర్ కళావతి బాయి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ బిందు, ఆర్డీవోలు నరసింహారావు, అలివేలు, పోలీస్, న్యాయ, వైద్య, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రం, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



బచ్చన్నపేట జులై 24 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాన్ని,అమ్మ ఆదర్శ పాఠశా లల కమిటీల ద్వారా గుర్తించిన అభివృద్ధి పనులను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ చిన్నారులు అదనపు కలెక్టర్ కు పూలతో స్వాగతం పలికారు.సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారుల బరువు, పోషణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. పిల్లల ఎత్తుకు బరువు కొలతలను పర్యవేక్షించారు. వంట గదిలోని గుడ్లు, పాలు, పప్పు వంటి సరకుల నాణ్యతను పరిశీలించి, పిల్లలకు శుచిరుచికరమైన పౌష్టికాహారం అందించాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. అనంతరం బచ్చన్నపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి, వన మోహోత్సవంలో భాగంగా పూలమొక్కను నాటారు. అమ్మ





ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు, విద్యుత్ సరఫరా, తాగునీరు వంటి వాటిపై సిబ్బందికి తగు సూచనలు చేశారు. మిగిలిన మరమ్మతుల పనులలో వేగం పెంచాలని ఆదేశించారు.ఈ సందర్భములో తహీశీల్దార్ విశాలాక్షి, ఎంపి డి ఒ రఘురామ క్రిష్ణ ,సీడీపీవో రమాదేవి, పంచాయితి కార్యదర్శి అనీల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**

**చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ**

గణపురం,జూలై 24 మేజర్ న్యూస్ సూర్య: వర్షాకాలం సీజన్లో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు మండలంలోని చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారంకలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రిలో వైద్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రికి ఎలాంటి వ్యాధులతో బాధపడుతూ వైద్య సేవలకు వస్తున్నారని వైద్యాధికారిని స్వాతిని అడిగి తెలుసుకున్నారు అనంతరం ,సిబ్బంది హాజరు రిజిస్టర్,ఓపి రిజిస్టర్ లను,ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇంటింటి జర సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించి జ్వర సర్వే ప్రక్రియపై ప్రతిరోజు నివేదికలు





అందజేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలు మొత్తం పరిశీలించారు.నిరంతరాయ వర్షాలవల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, విష పూరిత పాముల వంటి విష జంతువుల వ్యాక్సిన్,అత్యవసర మందులు ఆసుపత్రిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్య క్యాంపుల నిర్వహణపై ప్రజలకు సమాచారం తెలిసేలా ముందస్తుగా ఆయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించి ఆరోగ్య వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్,ఉప వైద్యాధికారి డాక్టర్ కొమరయ్య,డాక్టర్ చిరంజీవి ,ప్రోగ్రాం అధికారులు శ్రీదేవి,ఉమాదేవి, డాక్టర్ స్వాతి,గీతా,హెచ్ ఈఓ స్వామి, పీహెచ్ ఎన్ కృష్ణవేణి, హెల్త్ సూపర్ వైజర్ విజయలక్ష్మి, ఫార్మసిస్ట్ అన్నపూర్ణ,ఏఎన్ఎం రజిత,ఎల్ టి రోహిత్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి

**- నేరుగా రోగుల వద్దకు**

**- వైద్యం సమయానికి ఇస్తున్నారా లేదా అని రోగులను అడిగి తెలుసుకున్న రామ్ రెడ్డి**

**- వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి**



కమలాపూర్ జూలై 24 మేజర్ న్యూస్ : హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నీ మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. నేరుగా రోగులు ఉన్న వార్డుకు వెళ్లి రోగులకు వైద్యం సరిగా అందుతుందా లేదా, రోగుల పట్ల వైద్యులు శ్రద్ధ తీసుకుంటున్నారా లేదా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఎన్సిడీ క్లినిక్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్, గైనిక్ ఓపి రిజిస్టర్, మెడికల్ స్టోర్ రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సమయంలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించా లన్నారు. ఆస్పత్రికి సంబంధించి ఏదైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ నరేష్ ని కోరారు. ఈ వర్షాకాల సమయంలో ఎక్కువగా తేలు, పాముకాటుతో ఆసుపత్రికి వస్తుంటారని వాటికి సంబంధించిన వైద్యం ఉందా అని అడిగి తెలుసుకున్నారు. కుక్క, కోతి, తేలు, పాము కాటుకు సంబంధించిన అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని సూపరిండెంట్ డాక్టర్ నరేష్ బదులిచ్చారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ నాగరాజ్, డాక్టర్లు రవి, వరుణ్, విజిత, వరుణ్ మాధవ్, హెడ్ నర్సింగ్ ఆఫీసర్ జ్యోతి, నర్సింగ్ ఆఫీసర్ లు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యాన్ని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

చెన్నారావుపేట జూలై 24 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో 350 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, ఇన్స్ పెక్టర్ రాజులు బుధవారం తెలిపారు. గ్రామ శివారులోని శ్రీధర్ రెడ్డికి చెందిన సాయిరాం బిన్ని రైస్ మిల్లులో చెన్నారావుపేట పోలీసులతో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 9 లక్షల 10 వేల రూపాయల విలువ చేసే 350 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న బియ్యాన్ని తదుపరి చర్యల నిమిత్తం చెన్నారావుపేట పోలీసులకు అప్పగించినట్లు వివరించారు. చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని బియ్యాన్ని సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగించగా వారు అవి రేషన్ బియ్యమా కాదా.. అని తేల్చడానికి శాంపిల్స్ తీసుకు వెళ్ళారని సివిల్ సప్లయ్ అధికారుల నివేదికను బట్టి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.



# పర్వతగిరి మండలంలోని పలు గ్రామాల్లో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

పర్వతగిరి (జూలై 24 )సూర్యా న్యూస్: పర్వతగిరి మండలంలోని వర్షాల కారణంగా చింతనెక్కొండలోని దెబ్బతిన్న చెరువు బండ్ మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం పర్వతగిరి మండలం చింత నెక్కొండ లో గల దెబ్బతిన్న చెరువు బండ్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బండ్ కు సంబంధించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ బండ్ కు సంబంధించిన మరమ్మతు పనులను రెండు రోజుల్లోగా పూర్తిచేయాలని సాగునీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పర్వతగిరి లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. హాస్టల్ లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి పాఠశాల విద్యార్థినిలతో కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. విద్యార్థినులకు వండిస్తున్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రతిరోజు హాస్టల్లో అందిస్తున్న భోజనం ఎలా ఉంటుందని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ లో విద్యార్థినిలకు గీజర్ ద్వారా వేడి నీటిని అందించేందుకు ఏర్పాట్లు చేయాలని హాస్టల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హాస్టల్లో సోలార్





ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించాలని సూచించారు. సోలార్ విద్యుత్కు సంబంధించి వెంటనే మరమ్మతులు చేయించి నిరంతరం విద్యుత్తు సౌకర్యం ఉండే విధంగా చర్యలు చేపట్టాలని హాస్టల్ అధికారులకు సూచించారు. విద్యార్థినిలకు అందిస్తున్న చికెన్ భోజనం నాణ్యతగా ఉందా లేదా అనేది తెలుసుకునేందుకు భోజన శాంపిల్సును ఫుడ్ సేఫ్టీ అధికారులు పరీక్షించాలని అధికారులను ఆదేశించగా భోజనాన్ని ఫుడ్ సేఫ్టీ అధికారుల పరీక్షల నిమిత్తం వరంగల్ కు తరలించారు.అదేవిధంగా పర్వతగిరి వ్యవసాయ అధికారి కార్యాలయంలో రైతులతో కలెక్టర్ సమావేశమయ్యారు. రుణమాఫీ గురించి స్థానిక రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంతమంది



రైతులకు రైతు రుణమాఫీ వర్తించిందని, ఇంకా ఎంతమందికీ ఈ పథకం వర్తింనుచనుందనే వివరాలను వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ ను కూడా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో వర్షాల కారణంగా విద్యుత్తు అసౌకర్యం కలుగుతుందని అన్నారు. ఈ హాస్టలు ప్రత్యామ్నాయంగా విద్యార్థినిలను పర్వతగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని సౌకర్యాలన్నీ కల్పించి వెంటనే విద్యార్థినిలను తరలించాలన్నారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో శంకర్, ఎంపీఓ శ్రీనివాస్, అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రశాంత్, సాగునీటిపారుదల శాఖ ఏఈ ప్రశాంత్, కాడబోయిన వెంకటస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణపై కక్ష పూరితంగా వ్యవహరిస్తున్న మోడీ



### పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

### కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

పరకాల, జూలై 24, మేజర్ న్యూస్: తెలంగాణ లో ఎనిమిది మంది బిజెపి ఎంపీలు లను గెలిపించినందుకు రాష్ట్రానికి ప్రత్యేక బడ్జెట్ లో నిధులేమైన కేటాయిస్తారని ఆశపడ్డ ప్రజలకు మోడీ ప్రభుత్వం మొండి చేయి చూపెట్టిందని పరకాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. బుధవారం పరకాల పట్టణంలోని బస్టాండ్ కూడలిలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో రాస్తారోకో, దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీను మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కేంద్ర ప్రభుత్వం ఎంతో కొంత రాష్ట్రానికి సముచిత స్థానం కల్పిస్తూ బడ్జెట్లో నిధులు కేటాయిస్తారని ఎదురు చూశారని కానీ మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేస్తూనే ఉందని తెలిపారు. బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బీజేపీ కూటీల నీతికి నిధర్శనమన్నారు. నలభై ఎనిమిది లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం బీహార్, ఆంధ్రప్రదేశ్ వంటి కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేయడం చూస్తుంటే కూర్చి కూటమి ఉన్న రాష్ట్రాలకే ప్రాధాన్యం కల్పించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నచోట్ల వివక్ష చూపిస్తున్నట్లు కనిపిస్తుందని తెలిపారు. రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో దాదాపు ముప్పై అయిదు హామీల పై ఈ బడ్జెట్ లో కూడా సముచిత న్యాయం లేదని పేర్కొన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, ములుగు గిరిజన యూనివర్సిటీకి అదనపు నిధుల ఊసే లేదని అన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా, ఐఐఎం సహా నేషనల్ ఇన్స్టిట్యూట్స్ వంటి కేంద్ర జాతీయ సంస్థలలో తెలంగాణ కు వివక్ష చూపి అన్యాయం చేశారన్నారు. రాష్ట్ర బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు తెలంగాణ ప్రజల ముందుకు ఏ ముఖం పెట్టుకుని వస్తారని ప్రశ్నించారు. బడ్జెట్లో తెలంగాణపై కేంద్ర ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా రాష్ట్ర హక్కులను కాపాడేలా అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్ట బోతుందని తెలిపారు. ప్రభుత్వ నిరసనను ప్రధానికి అధికారికంగా తెలియజేయడానికి తీర్మానాన్ని కేంద్రానికి పంపుతామన్న సీఎం రేవంత్ రెడ్డి తో బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు తెలంగాణ బడ్జెట్ కోసం పోరాడాలని , గతంలో ఇలాంటి వివక్షనే ప్రత్యేక రాష్ట్ర సాధనకు కారణమైందని అన్నారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ, ఎండి రంజాన్ అలీ, చిన్నాల గోనాథ్, రామ్మూర్తి, మెరుగు శ్రీశైలం, చందుపట్ల రాఘవరెడ్డి, మడికొండ శ్రీనివాస్, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, మడికొండ సంపత్ కుమార్ , నల్లేళ్ల అనిల్, ఏకు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పబ్బ శ్రీనివాస్, సదన్ కుమార్, బొమ్మ కంటి చంద్రమౌళి, జాఫర్ రిజ్వా , దార్న వేణుగోపాల్, గడ్డం శివ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్ల చిన్ని, పసుల విజయ, లక్కం వసంత, కోమల, ఎండి అలీ, గొట్టే రమేష్, దుప్పటి రాజేష్, మార్క రజినీకాంత్, బోచ్చు ఆనంతు, బొచ్చు జెమినీ,బొచ్చు భాస్కర్, సంపత్, సాదిక్ పాషా, బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, బూత్ కమిటీ ,వార్డు కమిటీ సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ జయంతి రోజు సెలవు దినంగా ప్రకటించాలి

### గీత కార్మికుడి కుటుంబానికి రూ.25 వేల చెక్కు పంపిణీ



చెన్నారావుపేట జూలై 24 (సూర్య మేజర్ న్యూస్): గోల్కొండ కోటను ఏలిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి రోజును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. మండలంలోని బోజేర్వు గ్రామంలో ఇటీవల తాటి చెట్టు పై నుంచి పడి చనిపోయిన దీకొండ నాగేశ్వర్ రావు గౌడ్ సతీమణి శోభ కు బీసీ కార్పొరేషన్ నుండి మంజూరైన రూ. 25 వేల చెక్కును బుధవారం అందించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి రోజైన ఆగస్టు 18 నాటికి జనగాం జిల్లాకు పాపన్న గౌడ్ జిల్లాగా పేరు ప్రకటించాలన్నారు. అంతేకాక పాపన్న గౌడ్ జయంతి వరకు హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. ఆయన జన్మ స్థలం ఖిలాషాపురం లోని పాపన్న కోటను సంరక్షించాలని సూచించారు. గీత కార్మికులకు మొపెడ్ల ను పంపిణీ చేయాలని, రాష్ట్రం లోని గీత కార్మికులందరికి ఉచితంగా కాటమయ్య రక్షణ కవచాలు సరఫరా చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ భాస్కర్, మోకు దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, జిల్లా అధ్యక్షులు గొపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్, చెన్నారావుపేట, నర్సంపేట మండలాల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, జనగాం మల్లి కార్జున్ గౌడ్, కార్యదర్శి కొండి రాము గౌడ్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గండి గిరిగౌడ్, గోడిశాల శ్రీనివాస్ గౌడ్, మర్ద సతీష్ గౌడ్, దీకొండ వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తూ తూ మంత్రం చర్యలు...ఆ ప్రధాన రహదారిపై

# ప్రయాణం నరకప్రాయమే

**గుంతలమయంగా వెంకటాపురం చర్ల భద్రాచలం ప్రధాన రహదారి**

**మరమ్మతులు చేసిన కొన్ని నాళ్లకే యదా స్థితికి ఆ రహదారి**

**లక్షల రూపాయల నిధులు బూడిదలో పోసిన పన్నీరే**

**అను నిత్యం వాహనాల రద్దీ**

**పరిమితికి మించి ఓవర్ లోడ్, అధిక స్పీడుతో రహదారి ధ్వంసం**

**ఆర్అండ్‌బీ శాఖ అధికారులు దృష్టి సారించాలి**



వెంకటాపురం నూగూరు జులై 24 సూర్య మేజర్ న్యూస్: తూ తూ మంత్రం చర్యలుఆ ప్రధాన రహదారిపై ప్రయాణం నరకప్రాయమే..అను నిత్యం వివిధ రకాలైన వందలాది వాహనాలు తిరుగుతూ ఉంటాయి.ఈ నేపథ్యంలో ఆ రహదారి కి ఎన్ని మరమ్మతులు నిర్వహించిన కొద్ది రోజులకే గుంతల మయంగా తయారవుతుంది .అదే మ వెంకటాపురం చర్ల భద్రాచలం, ప్రధాన రహదారి దుస్థితి. వెంకటాపురంసరిహద్దు గ్రామాలలో ఇసుక ర్యాంపుల మూలంగా గతం తో పోలిస్తే వెంకటాపురం చర్ల,ప్రధాన రహదారి పై వాహ నాల రద్దీ విపరీతంగా పెరిగింది.అలాగే గోదావరి ఇసుక ర్యాంపు ల మూలంగా ఇసుక ను తరలించే లారీల సంఖ్య భారీగా పెరిగింది. ఈ క్రమంలో భారీ వాహనాలు తిరగడం,అధిక లోడు తదితర కారణాల చే ఆ ప్రధాన రహదారి విధ్వంసం అవుతుంది. వెంకటా పురం చర్ల రహదారి. ఎదిర సురవీడు శ్రీరంగాపురం ఆలుబాక వీరభద్రవరం, పరిసర ప్రాంతంలో గుంతలు మయంగా మారిపోయింది. వాహనదారులు, ప్రయాణికులు, ప్రజల కష్టాలను పరిగణలోకి తీసుకొని ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తో ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఆ రహదారికి తాత్కాలిక మరమ్మతులైతే నిర్వహించారు. ప్రధాన రహదారి కి మరమ్మత్తులు నిర్వహించిన అది కూడా మున్నాల ముచ్చటగానే మిగులుతుంది. వెరసి లక్షల రూపాయల విలువైన ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది.ఇంత జరుగుతున్న ఆర్ అండ్ బి శాఖ అధికారులకు పట్టింపు లేకుండా పోయింది. ఇక నైనా అధికారులు దృష్టి సారించి రహదారి గుంతలను పూడ్చి తక్షణమే మరమ్మతులు నిర్వహించాలని కోరుతున్నారు.ప్రజా పాలనలో ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏ మేరకు వాహనదారుల కష్టాలు తొలగిపోవడానికి చర్యలు తీసుకుంటారో వెయిట్ చేయాల్సిందే.



# వన మహోత్సవంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి



## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ టౌన్, జూలై 24, మేజర్ న్యూస్: వన మహోత్సవంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుటకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా ఫారెస్ట్ అధికారి అనుజ్ అగర్వాల్ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో వన మహోత్సవ కార్యక్రమం లో శాఖల వారిగాజిల్లాలో మొక్కలు నాటే లక్ష్యం , సాధించిన ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా టార్గెట్ 25.58లక్షల మొక్కలు నాటే లక్ష్యం కాగా ఇప్పటివరకు 16 లక్షల 17 వేల మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని జూలై చివరికల్లా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో రహదారుల వెంబడి ఆకర్షణీయమైన అవెన్యూ ప్లాంటేషన్ తో పాటు ఈత, ఖర్జూర, జామ, పండ్ల మొక్కల తో పాటు కిచెన్ గార్డెన్ కరివేప, నిమ్మ, చింత తదితర మొక్కలను ఎంచుకోవాలని, మెడిసిన్ గార్డెన్ కింద అలోవెరా , గోరింటాకు, తులసి, కృష్ణ తులసి వనం తదితర మొక్కలను ఎంచుకొని ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేసినట్లయితే పిల్లలకు ఆరోగ్య రీత్యా ఉపయోగంగా ఉంటుందని చెప్పారు. బోగేన్విలియా, అలోవెరా లాంటి మొక్కలు ప్రతి స్కూల్స్ , హాస్టల్ లో ఇలాంటి మొక్కలు పెంచుటకు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కి సూచించారు.జిల్లాలో శ్రీగంధం, కొబ్బరి తదితర మొక్కలను పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి శ్రీనివాస్ రావును సూచించారు. జిల్లాలో వన మహోత్సవం లో బాగంగా ర్ఘ్బుటజీ జూజీజ్చ.ఃజీఛి.జీ లాగిన్ ద్వారా నాట్టిన ప్రతి మొక్క, మొక్క పేరు ఫ్లె కార్డ్ లో వ్రాసి మొక్క ప్రక్కన ఏర్పాటు చేసి అది వచ్చేలామొబైల్ సెల్ఫీ తీసి పైన ఉన్న వెబ్ సైట్ లో అప్లోడ్ చేసిన వారిలో ఉత్తములను ఎంపిక చేసి అవార్డ్ ప్రధానం చేస్తామని తెలిపారు.

జిల్లా ప్రజలందరూ వారి వారి ఇంటి చుట్టూ ప్రక్కలలో మొక్కను నాటి సెల్ఫీ తీసి అప్లోడ్ చేయాలని ఈ సందర్భంగా ప్రజలను, అధికారులను కోరారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాం రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషా దయాళ్, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఫారెస్ట్ సూపర్డెంట్ సదానందం, పీడీ రేణుక, ఎక్సైజ్ సూపర్ డెంట్ తదితరులు పాల్గొన్నారు.



## పల్లె దవఖాన కిటికీల అద్దాలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవడం ప్రతి పౌరుని బాధ్యత

### కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు మమ్మద్ బాషు మియా, పరికి మధుకర్

చెన్నారావుపేట జూలై 24 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు పల్లె దావఖాన కిటికీల అద్దాలను ధ్వంసం చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ భాషుమియా, పరికి మధుకర్ లు అన్నారు. బుధవారం పగిలిన కిటికీల అద్దాలను కలామ్స్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవడంలో ప్రతి పౌరుడు బాధ్యతగా ఉండాలని ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. గ్రామంలో ఆకతాయిలు ఎక్కువయ్యారని వారు అన్నారు. ఉప్పరపల్లి గ్రామం పై పోలీస్ వారి నిఘా మరింత ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కలామ్స్ ఫౌండేషన్ అడ్వైజర్ ఉడుగల రాజు, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, గుల్లపల్లి స్వామి, కుక్కల రాజు, రెడ్డబోయిన ఓదేలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాటం చేసే ఏకైక పార్టీ బిజెపి: చంద్రుపట్ల సునీల్ రెడ్డి



కాటారం, జూలై 24, మేజర్ సూర్య న్యూస్: ప్రజా సమస్యలపై పోరాటం చేసే ఏకైకే పార్టీ బిజెపి పార్టీ అని పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. బుధవారం అయ్యప్ప ఫంక్షన్ హాల్ లో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి, చల్ల నారాయణరెడ్డి పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ అమలు తదితర సమస్యలపై తీర్మానం చేసి నాయకుల భవిష్యత్తు కార్యాచరణ వివరించారు. బిజెపి పార్టీ పుంజుకుం టుందంటే కార్యకర్తల కష్టమే నిదర్శనమని కార్యకర్తలను కొనియాడారు. జూట హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వ నిజస్వరూపం 7 నెలలో తెలిసిం దన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో బిజెపి పార్టీ సత్త ఏంటో చూపించాలని, కష్టపడ్డ వారికి బిజెపి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. చిన్న కాలేశ్వరం ప్రాజెక్టు కాంగ్రెస్ పూర్తి చేసేదాకా విరమం లేకుండా పోరాడి ఈ ప్రాంతంలో రైతు సమస్యలు తీర్చాలని , కాలేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తో మంథని ప్రాంతం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులకు అండగా బిజెపి కార్యకర్త ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి, బొమ్మన భాస్కర్ రెడ్డి , సంపత్, పాగే రంజిత్ కుమార్, జిల్లాల శ్రీశైలం, చీర్ల తిరుపతిరెడ్డి, దుర్గం తిరుపతి, తోడే వీరారెడ్డి, అయితే వీరయ్య, జోలి అర్జయ్య, అజ్మీర వేణు, ముద్దం కుమార్ యాదవ్, గంట అంకయ్య తదితరులు పాల్గొన్నారు.



# రుణమాఫీ పొందిన రైతులకు రెన్యువల్ చేసి తిరిగి రుణాలు ఇవ్వాలి



## హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూలై 24, మేజర్ న్యూస్: నెలాఖరులోగా మొదటి విడత రుణమాఫీ పొందిన రైతులకు రెన్యువల్ చేసి తిరిగి రుణాలు ఇవ్వాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధికారులను ఆదేశిం చారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ, బ్యాంకర్స్ తో రుణ మాఫీ పై బ్యాంకుల వారీగా రుణమాఫీ నిధుల విడుదల, పంట రుణాల రెన్యువల్ పై సమీక్ష నిర్వహించారు . ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మండల వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సమాచారం ఇచ్చి బ్యాంకులు దగ్గరకు వెళ్లి రెన్యువల్ చేసుకునేట్లు చూడవలసిందిగా అధికారులకు సూచించారు. మండల పరిధిలో ఫిర్యాదుల కమిటీ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. బ్యాంకర్లు వారి వద్దకు వచ్చే ఫిర్యాదుల వివరాలను ప్రతిరోజు కమిటీలకు పంప వలసిందిగా సూచించారు. జిల్లా స్థాయిలో రోజు వారి ఫిర్యాదుల వివరాలను సమీక్షించ వలసిందిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. బ్యాంకు శాఖ లు అన్నింటిలో ఫిర్యాదు కమిటీల వివరాలను బ్యానర్ రూపంలో బ్యాంకుల దగ్గర ప్రదర్శించ వలసిందిగా కోరారు.

రుణమాఫీ పొందని రైతులను ఆందోళన చెందకుండా సమాధాన పరిచాల్సిన బాధ్యత బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి, ఎల్ డి ఎం శ్రీనివాస్ వివిధ బాంకుల అధికారులు పాల్గొన్నారు.

## ఐఏఎస్ అధికారిణి పై చర్యలు తీసుకోవాలి

**దివ్యాంగుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం బాధాకరం**

**హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్**



కేసముద్రం, జూలై 24, మేజర్ న్యూస్ (సూర్య): సివిల్ సర్వీసెస్ విభాగాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించే వెసులుబాటు గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారిని స్మిత సబర్వాల్ పై క్రమశిక్షణ రహిత చర్యలు తీసుకొని తక్షణమే దివ్యాంగులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు. బుధవారం కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికే కానీ జ్ఞానానికి సంబంధించింది ఎంత మాత్రం కాదని, దివ్యాంగులలో సైతం ఎంతో గొప్ప గొప్ప చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారు ఉన్నారనే విషయాన్ని ఒక ఐఏఎస్ స్థాయి అధికారిని గుర్తించకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వ విభాగాల్లో, కేంద్ర సర్వీసుల విభాగాల్లో దివ్యాంగుల రిజర్వేషన్ కోటాను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన కోరారు. దివ్యాంగుల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేసిన అధికారిణి స్మితా సబర్వాల్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు.

### తొర్రూరు ఆర్‌టిసిడిపోలో

## ప్రమాద రహిత వారోత్సవాలు

**తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి**




తొర్రూరు జులై 24 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ఆర్ టీ సి ప్రమాధ రహిత వారోత్సవాల ను తొర్రూరు బస్ డిపో నందు తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతీ పెదవంగర యస్ ఐ జి ఉపేందర్ ప్రారంభం చేసినారు.కార్య క్రమం లో యస్.ఐ.మాట్లాడుతూ తొర్రూరు డిపో లోని డ్రైవర్ లు ఎలాంటి ప్రమాదాలు జరగ కుండా ఈ వారోత్సవాలు జరుపు కోవాల నీ కోరారు.ఈ కార్యక్రమం లో పి.విజయకుమార్ (యం.ఈ)జి రజిత యం మల్లయ్యా ఆర్ ఎస్ కుమార్ మహబూబ్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ సమద్ తలారి రవీందర్ మరియు డ్రైవర్ లు మెకానిక్ లు పాల్గొన్నారు.

## రామోజు వీరాచారికి ఘన నివాళులుఅర్పించి చైర్ పర్సన్



పరకాల, జూలై 24, మేజర్ న్యూస్: ఎన్‌టివి పరకాల నియోజకవర్గ రిపోర్టర్ రామోజు వేణు తండ్రి రామోజు వీరాచారి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ రామోజు వీరాచారికి ఘన నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, ఏకు రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అలీ, కృష్ణ ,కోటి పాల్గొన్నారు.

# సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు తయారు చేయండి




## ఇంటింటా ఇన్నోవేషన్ నూతన ఆవిష్కరణల పోస్టర్‌ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ జూలై 24 మేజర్ న్యూస్ సూర్య:తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం చేకూరే, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహిళా సంఘాలకు పిలుపునిచ్చారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా నూతన ఆవిష్కరణలు పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పనితీరు కనబరిచేవి, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి ఆవిష్కరణలను ప్రభుత్వం వినియోగించుకుంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ( టి ఎస్ ఐ సి) గ్రామీణ ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు, రాష్ట్రమంతటా గ్రామీణ స్థాయి నుంచి ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం ద్వారా ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందించి, ఆవిష్కర్తలను వెలికితీసి, ప్రోత్సాహం కల్పించే విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు.

మనం రోజు చేసే కార్యకలాపాలకు సంబంధించి పరిష్కరించేందుకు ఈ ఆవిష్కరణలు దోహదపడతాయని అన్నా రు. మీ ఆవిష్కరణ వివరాలు 91006 78543 నంబర్ కు వాట్సాప్ చేయాలని, ఇతర వివరాలకు జిల్లా ఇన్నోవేషన్ సెల్ ఇంచార్జి జాడి నరేందర్ 9440411878కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డీఓ నరేష్, డిపిఆర్వో శ్రీనివాస్, అదనపు డిఆర్డీఓ గోవిందరావు, డిపిఎంలు, ఏపీఎంలు, సీసీలు, మండల, జిల్లా గ్రామ సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.




## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

పరకాల, జూలై 24, మేజర్ న్యూస్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు బుధవారం పరకాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పరకాల పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు దుంపేటి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథులుగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డిలు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దామెర మొగిళి, చందుపట్ల సుజాత, సాయి తిరుపతి రెడ్డి, రజినీ నవీన్, స్రవంతి రాజు, పిఎసిఎస్ మాదారం, పరకాల చైర్మన్లు నల్లెల లింగమూర్తి, గుండబోయిన నాగయ్య, మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, పాడి భగవాన్ రెడ్డి, డైరెక్టర్ పంచగిరి శ్రీనివాస్, సుధాకర్,మాక్సుద్ అలీ, బట్టు రవి, శనిగరపు శ్రీనివాస్, ఏకు సుభాష్, జలాల్దిన్, బొట్ల నరేష్, బిక్షపతి, సాంబరాజు జ్యోతి బండి షాలిని తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థినిలకు ఇబ్బంది లేకుండా చూస్తాం

**వసతి గృహ నిర్వహణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం**

**కలెక్టర్, ఎమ్మెల్యేలు వసతి గృహంపై ప్రత్యేక దృష్టి సారించారు**

**బీసీ సంక్షేమ శాఖ సహాయ అధికారి దాడోళ్ళ క్రాంతి కిరణ్**



గణపురం జులై 24 మేజర్ న్యూస్ సూర్య: బీసీ బాలికల వసతిగృహం విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని బిసి సంక్షేమ శాఖ సహాయ అధికారి దాడోల్ల క్రాంతి కిరణ్ వసతి గృహ సంక్షేమ అధికారి గౌరోజు మాధవి లు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ప్రస్తుత భవనం భారీ వర్షాల వల్ల కురుస్తుందని కొన్ని గదుల్లో పెచ్చులూడి పడుతున్నాయని దీంతో విద్యార్థినిలను ఇంటికి పంపించడం జరిగిందన్నారు. వసతి గృహం పరిస్థితిని జిల్లా కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారం రోజుల్లో విద్యార్థినిలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని వారన్నారు. విద్యార్థినిల తల్లిదండ్రులు ఎలాంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని వసతి గృహంలో ఉన్న విద్యార్థినిలందరికీ వసతి కల్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయ న్నారు. హాస్టల్ పరిస్థితి పై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అడిగి తెలుసుకున్నారని వారం రోజుల్లోగా సమస్య పరిష్కరిస్తామని చెప్పారని వారన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌వి రాజకీయ ఆరోపణలు

**కేంద్ర బడ్జెట్ పై కాంగ్రెస్,బిఆర్ఎస్ చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదు**

**2047 నాటికి వికాసిత్ భారత్ చేయడమే బీజేపీ లక్ష్యం**

**బిజేపి పరకాల నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్ వాజ్ పాయ్**



గీసుగొండ జులై 24 మేజర్ న్యూస్ (సూర్య) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వివిధ అభివృద్ధి నిధుల కేటాయింపుల విషయం లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని ప్రతిపక్ష పార్టీలు బిఆర్ ఎస్ ,కాంగ్రెస్ చేస్తున్న టువంటి ఆరోపణల్లో వాస్తవం లేదని, ఇవి కేవలం రాజకీయ ఆరోపణలు మాత్రమేనని పరకాల నియోజక వర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్ వాజ్ పాయ్ అన్నారు. వాస్తవంగా కేటాయించిన నిధులను పరిశీలిస్తే ఈ విష యం సామాన్య ప్రజలకు అర్థమవుతు ందన్న విషయాన్ని ప్రతిపక్ష పార్టీలు గ్రహించాలని ఆయన అన్నారు.ఉదాహరణగా తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి సుమారు 26,216.38 వేలకోట్ల రూపాయలు వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం ఈ బడ్జెట్లో కేటాయించిందని, సింగరేణి అభివృద్ధికై 1600 కోట్ల రూపాయలను , ఐఐటీలకు 120 కోట్లను,తెలంగాణతో సహా 150 జిల్లాలను వెనుకబడిన జిల్లాల కింద గుర్తించి నిధులను కేటాయించిందని పేర్కొన్నారు. కేంద్రం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి 1,58, 584 ఇండ్ల నిర్మాణానికి అంగీకారం తెలుపుతూ ఈ బడ్జెట్లో నిధులు కేటాయించడమైనదని, ప్రస్తుత బడ్జెట్ లో మహిళలకు అభివృద్ధికి 3 లక్షల కోట్లు,యువతకు, ఉద్యోగులకు ,చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందని,2047 నాటికి వికసిత్ భారత్ గా అన్ని రంగాల్లో సుస్థిరత అభివృద్ధి సాధించే లక్ష్యంగా ఏర్పాటు చేయబడిన బడ్జెట్ గా దీన్ని చూడాలని ఆయన తెలిపారు.

## ఘనంగా హెచ్ఎం రవీందర్ జన్మదిన వేడుకలు



కేసముద్రం,జూలై 24, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, అన్నారం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు మడుపు రవీందర్ జన్మదిన వేడుకలను బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు వట్నాల సత్యనారాయణ ఆధ్వర్యంలో పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వట్నాల సత్యనారాయణ తోపాటు శ్రీనివాస శర్మ, సోని, దీపిక, విద్యార్థులు రవీందర్ చేత బర్త్ డే కేక్ కట్ చేయించి, శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

**కేంద్ర బడ్జెట్ లో 30% నిధులు విద్యార్థులకు కేటాయించాలి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ**

కాటారం, జూలై 24, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలో ఉన్న ప్రైమరీ స్కూల్, జూనియర్ కాలేజ్ ఆవరణలో గత నాలుగు రోజులగా కురుస్తున్న భారీ వర్షం వలన నీరు చేరడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ అన్నారు. వెంటనే విద్యాశాఖ అధికారులు విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు 47 వేల కోట్ల బడ్జెట్ కేటాయించిందని, గత సంవత్సరం 57 వేల కోట్ల కేటాయించిందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం విద్యార్థులకు బడ్జెట్ తగ్గించడం సరికాదని అన్నారు. విద్యార్థులు కనీస మౌలిక సదుపాయాలు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగా నికి 30% బడ్జెట్ కేటాయించాలని , పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు ఈశ్వర్, అఖిల్, జూనియర్ కాలేజ్ కమిటీ సభ్యులు అర్జున్, శివ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన చల్లా



పరకాల, జూలై 24, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రోజు సందర్భంగా బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హైదరాబాద్ లో కేటీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



గణపురం,జూలై 24 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి,బీ ఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బుధవారం గణపురం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణి చేశారు .ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రా రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భైరగాని కుమారస్వామి గౌడ్,మహిళా అధ్యక్షురాలు మేకల రజిత, నాయకులు పేరాల దేవేందర్ రావు, కట్ల శంకరయ్య,పెంచాల రవీందర్, ఇడబోయిన సంతోష్,బోట్ల స్వామి, మామిడి రమేష్, రాంనర్సింహారావు,మద్దెల అశోక్, రమణచారి,పుట్ట వెంకన్న,శ్రీకాంత్, వాజిత్,సాయిరాం,గౌతమ్,హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి నగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు



మహబూబాబాద్ రూరల్, జూలై 24, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నందమూరి నగర్ ఎంపీపీ ఎస్ పాఠశాలలో సుదీర్ఘకాలం పని చేస్తూ నేడు బదిలీపై మరొక చోటికి వెళుతున్న హెచ్ఎం బాల్య గారు ఉపాధ్యాయులు అనిత సాయి కృష్ణ కు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించి శాలువాలు అందించి బొకేలతో, షీల్డు లు అందించి ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా ఈ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన మహబూబాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఈ పాఠశాలలో పనిచేసే బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు ఈ ప్రాంతంలో విద్యార్థులకు మంచి విద్యను అందించారని కొనియాడారు పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పిలుపునిచ్చారు.. ఎక్కడికి వెళ్లినా విద్యార్థులకు మంచి విద్యానందించి వారు మంచి పేరు తెచ్చుకోవాలని కొనియాడారు నేటి విద్యార్థులే రేపటి ఉపాధ్యాయులు అని అందరూ ఈ ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో మంచి గా విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎగరగాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బాల్య గారికి ఉపాధ్యాయులు అనిత, సాయి కృష్ణ కు ఘనంగా సన్మానించారు....ఈ సన్మాన సభ కార్యక్రమంకు ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వరి రఘు, అంగన్వాడీ టీచర్లు సౌమ్యశ్రీ, ఆండాలు మంగ మరియ,,, పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ మార్నేని కిరణ్ మంద శంకర్ తండా శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు





సూర్య పేపర్‌కి స్పందించిన మున్సిపల్ అధికారులు

కోనో కార్పస్ మొక్కలు నరికివేతలో మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది..

**-మహబూబాబాద్ రూరల్**